సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 7 ఏప్రిల్ 2025 పేజీలు 8



## వాడవాడలా అంగరంగ వైభంగా రాములోరి కల్యాణం

వివరాలు లోపలి పేజీల్లో..

# మండుతున్న ధరలు

- భక్తుల నుండి నిలువ దోపిడీని అరికట్టే అధికారే లేరా..?
- దేవస్థానం వారు నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూళ్లు..



**పెనుగంచిప్రోలు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాగణంలో పలు రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు దేవదాయ శాఖ వారు బహిరంగ వేలం పాటల ద్వారా హెచ్చుబాటదారులకు వ్యాపారాలను నిర్వహించే హక్కును(లైసెన్స్) కల్పించడం జరుగుతుంది. వ్యాపారులు నిర్వహించే వస్తువులకు దేవదాయ శాఖ వారు నిర్దిష్ట రేటులను నిర్ణయించడం జరుగుతుంది. కానీ పాటదారులు దేవాలయ అధికారులు నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు వస్తువులను 2

మోడల్ స్కూల్స్ పేరిట క్లాస్ మ్యాపింగ్ విధానంతో........

# విద్యా హక్కుల ఉల్లంఘన




- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రాంతాల్లో మూసివేత దిశగా ప్రాథమిక పాఠశాలలు
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల పట్ల వివక్షతే అంటున్న ప్రజా సంఘాలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** జీవో 117 రద్దైనప్పటికీ, మోడల్ స్కూల్స్ పేరిట క్లాస్ మ్యాపింగ్ విధానం కొనసాగుతోంది. దీంతో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలలు మూసివేయబడుతున్నాయి. ఈ విధానం వెనుకబడిన వర్గాల విద్యాహక్కును తీవ్రంగా

మిగతా 2లో

# పండుగ రోజు విషాదం

2



కృష్ణానదిలో మునిగి ముగ్గురు యువకులు మృతి

మోదుమూడి గ్రామంలో విషాదఛాయలు

(మొదటిపేజీ తరువాయి)

### మోడల్ స్కూల్స్ పేరిట క్లాస్ మ్యాపింగ్ విధానంతో

## విద్యా హక్కుల ఉల్లంఘన

ఉల్లంఘిస్తూ సామాజిక అసమానతలను పెంచుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతను, విద్యాహక్కుల ఉల్లంఘన నివారించాలి. ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలపట్ల వివక్షతను తక్షణం అడ్డుకోవలసిన అవసరతను డిమాండ్ చేస్తోంది. మోడల్ స్కూల్స్ పేరిట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొని వచ్చిన క్లాస్ మ్యాపింగ్ విధానం(తరగతులు 3, 4, 5) తో 4,731 ప్రాథమిక పాఠశాలలు 3,348 ఎగువ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు అనుసంధానం చేయబడ్డాయి. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబిసి ప్రాంతాల్లోని 4731 ప్రాథమిక పాఠశాలలు బేసిక్ స్కూల్స్ గా మార్చబడి 2,43,530 మంది విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి ప్రాంతాల్లోని అనేక పాఠశాలలను బేసిక్ స్కూల్స్ గా తగ్గించారంటే అక్కడ కేవలం 1వ తరగతి, 2వ తరగతులకే విద్య లభిస్తోంది. 3, 4, 5 తరగతి విద్యార్థులను 3.5 కి.మీ. దూరంలో ఉన్న పాఠశాలకు వెళ్లాల్సిందిగా ప్రభుత్వ నిర్బంధం. కానీ, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం పెద్ద సమస్యగా మారి, విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటును పెంచుతూ, ప్రైవేటీకరణకు ప్రోత్సాహకరంగా మారింది. సుదూర ప్రయాణం, రవాణా లోపం కారణంగా అనేక మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులు చదువులు మానివేసే దుస్థితి దాపురించింది. తద్వారా తల్లిదండ్రులు భద్రతా కారణాల వల్ల తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పిస్తున్నారు, దీని వల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. ఇది ప్రభుత్వ పాఠశాలల క్షీణతకు దారి తీస్తుంది. దీంతో విద్యను ప్రైవేటీకరణ వైపు మళ్లించే కుట్రగా కనిపిస్తోంది. క్లాస్ మ్యాపింగ్ విధానంతో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి కాలనీల్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలు మూసివేస్తూ, ఆయా వర్గాలపట్ల వివక్షతతో విద్యను పొందే హక్కును, అవకాశాలను సరికొత్త రీతిలో నాశనం చేస్తోంది. విద్యార్థులు భారీగా వాహనాలు తిరిగే ప్రమాదకర రహదారులపై ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఇది పిల్లల భద్రతకు ముప్పుగా మారుతోంది. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం, ప్రాథమిక విద్య పిల్లల నివాసానికి 1 కి.మీ. పరిధిలో అందుబాటులో ఉండాలి. చిన్న పిల్లలను 3.5 కి.మీ. దూరం ప్రయాణించమని ఒత్తిడి చేయడం విద్యా హక్కు చట్టం ఉల్లంఘన, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. ఇది ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ సముదాయాల్లో పాఠశాలల మూసివేతకు కారణమైన క్లాస్ మ్యాపింగ్ విధానాన్ని రద్దుపరచి, మూసివేసిన అన్ని పాఠశాలలను పునరుద్ధరించాలి. 3, 4, 5 తరగతులను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తిరిగి ప్రారంభించి, విద్యా హక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ ప్రతి విద్యార్థికి 1 కి.మీ.పరిధిలో ప్రభుత్వ పాఠశాల అందుబాటులో ఉండేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ప్రాంతాల్లో పాఠశాలలను మూసివేసిన అధికారులపై, చర్యలు తీసుకోవాలి. పాఠశాలల మూసివేత వల్ల ఆయా వర్గాలపై పడుతున్న ప్రభావాన్ని సమగ్రంగా సమీక్షించి, తక్షణ సవరణ చర్యలు చేపట్టాలి. జాతీయ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కమిషన్ ఈ వ్యవహారాన్ని స్వయంగా పరిశీలించి, ప్రభుత్వం విద్యాశాఖ ఉన్నతాధికారులను పిలిపించి వివక్షతకు సంబంధించి ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించాలి. ఇది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల విద్యా హక్కుల ఉల్లంఘన, సామాజిక న్యాయానికి వ్యతిరేకం, భారత రాజ్యాంగ హామీలకు భంగం. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి, ఆంధ్రప్రదేశ్ లోని బహిష్కృత విద్యార్థుల భవిష్యత్తును రక్షించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అంటూ ఎస్సీ, ఎస్టీ, ఓబిసి సంక్షేమ సంఘాలు, సమతా సైనిక్ దళ్ తదితర ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ, ఆయా కమీషన్లకు వినతులు సమర్పిస్తున్నాయి.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** ఏ కొండూరు మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను తలంబ్రాలను సమర్పించి కళ్యాణ మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎ,కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పానకాన్ని ప్రసాదంగా స్వీకరించారు. సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మండుతున్న ధరలు

### భక్తుల నుండి నిలువ దోపిడీని అరికట్టే అధికారే లేరా..?

### దేవస్థానం వారు నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూళ్లు..






(మొదటిపేజీ తరువాయి)

విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. వేసవిలో మండుటెండలకంటే దేవాలయంలో వస్తువుల ధరలే అధికంగా మండుతున్నాయని భక్తులు వాపోతున్నారు. దేవాలయంలో పనిచేసే క్రింది స్థాయి అధికారులు పాటదారులతో లాలూచీపడి భక్తులను నిలువదోపిడి చేస్తూ దేవాలయానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయంలోకి ప్రవేశించే ప్రధాన ద్వారం వద్ద మొదలైన దోపిడి భక్తులు బస చేసే సత్రాలు వరకు భక్తులు నుండి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు అని ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. రాష్ట్ర నలుమూలల నుండి ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వివిధ రకాల ప్రైవేటు వాహనాల్లో ఆలయానికి వస్తూ ఉంటారు. దేవాలయ అధికారులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో విఫలం అవుతున్నారు అని దానిని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారస్తులు అమ్మవారి భక్తులను ప్రక్కదారి పట్టించి దేవాలయంలో నిర్వహించవలసిన పూజా కార్యక్రమాలు వారి ఏర్పాటు చేసుకున్న వ్యాపార నిలయాలలో (గార్డెన్లో )నిర్వహించేలా చేసి భక్తుల జేబులకు చిల్లులు పెడుతున్న వైనం దేవస్థానం ప్రాగణంలో కనిపిస్తూ ఉంటుంది.

ఈ విధంగా అమ్మవారి భక్తుల నుండి అక్రమార్కులు వేలాది రూపాయలు అక్రమార్జనకు పాల్పడుతూ భక్తులను నిలువ దోపిడీకి గురి చేస్తున్నారు. ఈ విధంగా దేవదాయ శాఖ అధికారుల మామూళ్ల మత్తులో కోట్ల రూపాయలు అమ్మవారి ఆదాయానికి గండి కొడుతున్న చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. కనుక ఇప్పటికైనా సంబంధిత ఉన్నతధికారులు దేవాలయంలో జరుగుతున్న అనేక అక్రమాలపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని అమ్మవారి భక్తులు కోరుతున్నారు.

# పండుగ రోజు విషాదం

### కృష్ణా నదిలో మునిగి ముగ్గురు యువకులు మృతి

### మోదుమూడి గ్రామంలో విషాదఛాయలు










**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పండుగ వేళ మూడు కుటుంబాలలో విషాదం నిండుకుంది అప్పటివరకు శ్రీరాముని పందిట్లో సందడి చేసిన యువకులు కృష్ణా నదిలో స్నానం చేయడానికి వెళ్లి ప్రాణాలు కోల్పోయారు అవనిగడ్డ సీఐ జి యువకుమార్ తెలిపిన వివరాలకు ప్రకారం అవనిగడ్డ మండల పరిధిలోని మొదటి గ్రామానికి చెందిన మతి యతి రాజ్ కుమార్ 16, మత్తి గోపి కిరణ్ 15, మత్తి వీరబాబు 15 లు గ్రామంలోని శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న అనంతరం గ్రామంలోని మరికొంత మంది యువకులతో కలిసి కొత్తపేట వద్ద ఉన్న కృష్ణా నదిలో స్నానం చేయడానికి వెళ్లారు. ఆ సమయంలో నదికి పోటు రావడం నదిలోతు ఎక్కువగా ఉండడం వలన ముగ్గురు యువకులు నదిలో గల్లంతయ్యారు సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గజయేతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరిలో మత్తి వీరబాబు గోపి కిరణ్ అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుండగా మతి రాజ్ కుమార్ వ్యవసాయ పనులు చేస్తున్నారని చెప్పారు. పండగ రోజున తమ గ్రామంలో ముగ్గురు యువకులు మృత్యువాత పడటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గాలింపు చర్యల్లో నియోజకవర్గ యువ నాయకుడు మండల వెంకట్రావు డి.ఎస్.పి శ్రీవిద్య అవనిగడ్డ చల్లపల్లి సిఐలతో పాటు డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొనగా గజ ఈతగాళ్ళు ఫైర్ సిబ్బంది మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో మండలి వెంకట్రామ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి రాములవారిని, సీతమ్మను దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. పద్యాల నాగేశ్వరరావు - కుశల కుమారి దంపతులు రాముల వారి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి శ్యాంప్రసాద్, జనసేన పార్టీ మండల నాయకులు బండ్రెడ్డి హరి, పద్యాల వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం దేగలవారిపాలెం రామాలయంలో శ్రీరామనవమి వేడుకల్లో మండలి వెంకట్రామ్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. వేములమడ హరిప్రసాద్, బాబు రాజేంద్ర ప్రసాద్, వెంకట రామకృష్ణ ప్రసాద్, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం తలగడదీవిలో మండలి వెంకట్రామ్ శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయంలో రాములవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు భోగాది బబ్బి, చిన్నారి ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వర్రె శివన్నారాయణ, భోగాది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# దింటిమెరక గ్రామంలో ఉచిత వైద్యశిబిరం





**కోడూరు మేజర్ న్యూస్ :** పర్ణశాల ప్రార్ధనా మందిరము (ఘంటసాల)వారి ఆధ్వర్యంలో కోడూరు మండలం దింటిమెరక గ్రామంలోని సర్వశక్తుని ప్రార్ధనామందిరం ఆవరణలో జరిగిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. గుడ్ ఫ్రై డే, ఈస్టర్ పర్వదినాల సందర్భంగా ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మచిలీపట్నంకు చెందిన వైద్యులు డాక్టర్ యక్కటి ప్రవళిక బీపీ, షుగర్, జలుబు, దగ్గు, ఆస్తమా, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు జరిపారు. సుమారు 122 మంది రోగులకు పర్ణశాల ప్రార్ధనా మందిరము ఆధ్వర్యంలో రూ.25 వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రార్ధనా మందిరానికి సంబంధించిన విశ్వాసులు రోగులకు తమ సహాయ సహకారాలు అందించారు. అనారోగ్యవంతులు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తోటి వారికి సాయం అందించాలని ఏసు క్రీస్తు చెప్పిన మాటలను బట్టి ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ పిఎన్.రాజు, వెంకటరత్నం, కిరణ్, సుకన్య, బిందు, చంద్రశేఖర్, ప్రదీప్, గ్రామ పెద్దలు కన్నా లక్ష్మణరావు, తిరుమలశెట్టి అంజనేయులు, లంకే రవి, వల్లభనేని రమేష్, సంఘ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ శివారు బందలై చెరువుకు చెందిన సింహాద్రి శ్రీనివాస్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న యువనేత గౌతమ్ ఆదివారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సీనియర్ న్యాయవాది బడే శేషగిరిరావు పద్యాల చిన్న శేషు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పార్టీ అధినేత నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డమాజీ శాసన సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింహాద్రి రమేష్ రమేష్ బాబును ఆదివారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా నియమితులైన చెన్ను రంగారావు మర్యాదపూర్వకంగా కలిశారు. రంగారావును సింహాద్రి రమేష్ బాబు అభినందించి పార్టీ అధినేత నిర్ణయాలకు పార్టీ పురోగతికి కృషి చేయాలని సూచించారు. ఆయనతో పాటు నాగాయలంక మండలం వైఎస్ఆర్సిపి నాయకులు తోట సాయిబాబు మద్ది కొండలు చిట్టా బాల పాపారావు బందెల నాగబాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పురోగతిలో తన వంతు శక్తివంతం లేకుండా కృషి చేస్తానని చెన్ను రంగారావు ఈ సందర్భంగా సింహాద్రికి హామీ ఇచ్చారు.

## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా





**కోడూరు మేజర్ న్యూస్ :** వేసవి నేపథ్యంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక చొరవతో కోడూరు మండలం పాతరెడ్డిపాలెం, వేణుగోపాలపురం గ్రామస్థులకు తాగునీరు అందించారు. ఆదివారం ఉదయం పాతరెడ్డిపాలెంలో 20 వేల లీటర్లు, మధ్యాహ్నం వేణుగోపాలపురంలో 20వేల లీటర్లు మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 వేల లీటర్ల మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్ధం ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ తాగునీటి సరఫరాను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షిస్తున్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కైలే

**పామర్రు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం లోని రాపర్ల, యలకుర్రు, కొత్తపెదమద్దాలి గ్రామాలలో పలు కుటుంబాలను మాజీ శాసనసభ్యుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తల కుటుంబంలోని వారు ఇటీవల మృతి చెందగా ఆయా కుటుంబాలను ఆయన పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని, ఎటువంటి అవసరం ఉన్నా పార్టీ స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన సందర్భంగా పట్టణ ప్రముఖ జనసేన నాయకులు కొరియర్ శ్రీను ఆర్ధిక సౌజన్యంతో మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బందరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కాసాని ప్రసాద్,జనసేన నాయకులు కొరియర్ శ్రీను మిత్ర బృందం, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవిలో చలివేంద్రాల నిర్వహణ సామాజిక బాధ్యత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటుచేసి బాటసారుల దాహార్తిని తీర్చటం సామాజిక బాధ్యతగా నిర్వహించాలని అవనిగడ్డ డీఎస్పీ టి. విద్యశ్రీ, టీడీపీ రాష్ట్రనేత కొనకళ్ల బుల్లయ్య, యువనేత మండలి వెంకట్రామ్లు అన్నారు. చల్లపల్లి టాక్సీ ఓనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టాక్సీ స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని నియోజకవర్గ యువనేత మండలి వెంకట్రామ్ ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. చల్లపల్లి పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, నేతలు అడ్డాడ ప్రసాద్బాబు, యద్దనపూడి మధు, యార్లగడ్డ శ్రీనివాసరావు, బొందలపాటి వీరబాబు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను సన్మానించారు.

## ఈ నెల 7వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం తో పాటు జోనల్ కార్యాలయంలో కూడా ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతుందని తెలిపారు విజయవాడ నగర్ పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్. ప్రజలు విజయవాడ నగరపాలక సంస్థ సంబంధిత సమస్యలను సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రధాన, జోనల్ కార్యాలయాలలో తమ ఫిర్యాదులను దరఖాస్తు చేసుకొని అధికారులకు అందించవచ్చని తెలిపారు. నగరంలోని ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కారం పొందాలని ఇంచార్జి కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## చెరువులకు తాగునీరు విడుదల



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి నెలలో పంట కాలువలకు సాగునీటి విడుదల నిలుపుదల చేశారు తాగు నీటి చెరువులు అడుగంటాయి ఇరిగేషన్ అధికారులు తాగునీటి చెరువులు నింపుకోవడానికి పులిగడ్డ అక్విడేట్ వద్ద ఆదివారం తాగు నీటిని దిగువకు విడుదల చేశారు. దీనితో పంట కాలువలకు జలకళ సంతరించుకుంది. శనివారం వరకు ఉపాధి హామీ కూలీలు పంట కాలువలో పనులు నిర్వహించారు. తాగునీరు విడుదల చేయడంతో ఉపాధి హామీ కూలీలు చేసిన పని బూడిదలో పోసిన పన్నీరుల మారింది వారం రోజులపాటు పంట కాలువలకు త్రాగునీరు విడుదల చేయనున్నారు. ఈ సమయంలోనే ఆయా గ్రామ పంచాయతీ అధికారులు ఆయా ప్రాంతాల లోని మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాల్సింది.





# సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎన్.టి.ఆర్.జిల్లా విజయవాడ బందర్ రోడ్‌లో పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయంనకు సంప్రదాయం ప్రకారం ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సతీసమేతంగా విచ్చేయగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమీషనర్ దంపతు లు వేద మంత్రాల నడుమ సాంప్రదా య పద్ధతిలో స్వామి వార్లకు పట్టువస్త్రాలను సమర్పించి, అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ దంపతులు అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు కె.జి.వి. సరిత, ఎ.బి.టి.ఎస్. ఉదయరాణి, ఎస్.వి.డి. ప్రసాద్, ఏ.డి.సి.పి.లు. జి. రామకృష్ణ, ఎ.వి.ఎల్ ప్రసన్న కుమార్, కె.కోటేశ్వరరావు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ కమీషనరేట్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ రామాలయం కమిటీ సభ్యులు, పోలీస్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.









**సీతారామ కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా**



**పామర్రు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పామర్రులోని వివిధ దేవాలయాల్లో ఆదివారం జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్నారు. పామర్రు టౌన్ లోని వెలమపేటలో గల శ్రీ కోదండ రామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కుమార్ రాజా కు ఆశీర్వచనాలు అందించారు. అలాగే స్థానిక ఎన్టీఆర్ కాలనీలో గల శ్రీ కోదండ రామాలయంలో బొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీతారామ కళ్యాణ వేడుకలలో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు లింగంమనేని రామలింగేశ్వర రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**పామర్రు ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని ఉండ్రపూడి – పోలవరం అడ్డరోడ్డు వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో 12 మంది దంపతులు పాల్గొని కళ్యాణ తంతును నిర్వహించారు. దేవాదాయ శాఖ ఉప కమిషనర్ వెంకట సాంబశివరావు, గుడివాడ డివిజన్, నందిగామ డివిజన్ ల ఇన్స్పెక్టర్ లు శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తాడిశెట్టి వెంకటేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరరావు, వెన్నా శ్రీనివాసరావు, దాడి పవన్ కుమార్, కూనపరెడ్డి సుబ్బారావు, ఈడే గంటేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.వి.ఎన్.వి.ప్రసాదరావు ల పర్యవేక్షణలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.




# వాడ వాడలా నేత్రానందంగా రాములు వారి కళ్యాణం




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిలో వాడవాడల సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అవనిగడ్డ మూడు ఏడు తొమ్మిదవ వార్డుల లోని కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం నేత్రానందంగా నిర్వహించారు. అవనిగడ్డ మూడవ వార్డులోని కోదండ రామాలయంలో అన్నపురెడ్డి హర్షవర్ధన్ రమ్యశ్రీ దంపతులు రేపల్లె సోమ వెంకట ఫణీంద్ర లక్ష్మీ మౌనిక దంపతులచే ఆలయ ప్రధాన అర్చకులు క్రోవి శ్రీరామ్మూర్తి ఆలయ అర్చకులు వేదమంత్రాలు నడుమ ఉదయం 9 గంటల 5 ని.లకు అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ ఆలయంలో ఏర్పాటులను తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మాచార్యులు ఆలయ ధర్మకర్త అన్నపురెడ్డి కృష్ణ ఆలయ ధర్మకర్తలు అన్నపురెడ్డి శ్యాంసుందర్ అన్నపురెడ్డి వెంకటేశ్వరరావు ఓంకార్ నాగభూషణం అన్నపురెడ్డి ఆంజనేయులు సీతారామ చంద్రుల కళ్యాణానికి వెలిగించడానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. 8 తేదీ మంగళవారం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 9 వార్డులోని రామాలయంలో వడ్లమూడి శశి నీలిమ దంపతులు స్వామివారి కళ్యాణం నిర్వహించగా ఏర్పాట్లను వడ్లమూడి సాగర్ రావు వడ్లమూడి వెంకట్రావు లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పర్యవేక్షించగా పర్యవేక్షించగా 3000 మంది భక్తులకు అన్నప్రసాదాలు అందజేయగా భారీగా భక్తులు తరలి వచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# కన్నుల పండుగగా పోలీస్ రామాలయం, కళ్యాణ మండపంలో సీతారాముల కల్యాణం







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీస్ రామాలయం వారు నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు,దంపతులు పాల్గొని వేద మంత్రోచ్చారణ నడుమ, సాంప్రదాయబద్ధంగా సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని జరిపించారు. మొదటగా పోలీసు రామాలయంలో వేంచేసి ఉన్న సీతారాములను దర్శించుకుని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో సతి సమేతంగా పాల్గొన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి హాజరై ఆనందోత్సాహాల నడుమ కన్నుల పండుగగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి,వారి కుటుంబ సభ్యులకు శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పవిత్రమైన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది కేవలం వివాహ వేడుక మాత్రమే కాదని, ధర్మం, న్యాయం, కర్తవ్య నిర్వహణ లాంటి అనేక గొప్ప ఆదర్శాలకు ప్రతిరూపమ న్నారు. ఈ పండుగను ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని జీవించాలి

## టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు







**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపోలో టీఎన్టీయూసీ యూనియన్ కార్మికుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ – 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వెహికల్ డిపో కార్మికులు ఏర్పాటుచేసిన భోజనాన్ని ముందుగా అందరికీ వారి చేతుల మీదుగా వడ్డించారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ రాముడు వంటి సద్గుణాలు కలిగి ప్రతి ఒక్కరు జీవించాలని నీతి నిజాయితీలకు తల్లిదండ్రులకు మాటకు విలువ ఇచ్చి వ్యక్తి శ్రీరామచంద్రుడు అన్నారు అదేవిధంగా ఏకపత్నివతుడై జీవించిన శ్రీరామచంద్రుడు మనకు ఆదర్శప్రాయుడు అన్నారు. అదేవిధంగా మన రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పరిపాలన రామరాజ్యంలా నీతి, నిజాయితీ ప్రజా క్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, దిన దిన అభివృద్ధి పొందుతూ ఆనందంగా జీవించాలని ఆ భగవంతున్ని ప్రార్థించాను అని తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమం, అన్నదానం ఏర్పాటు చేసిన టీఎన్టీయూసీ వెహికల్ డిపో యూనియన్ అధ్యక్షులు ఉదయభాస్కర్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, వెంకయ్య, నాని తదితర నాయకులను, కార్మికులను అభినందించారు.

# చోరగుడిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**పమిడిముక్కల ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని చోరగుడి గ్రామంలో గల పురగిరి క్షత్రియ పెరిక సంఘ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణమునకు చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి – సుబ్రహ్మణ్యేశ్వర రావు దంపతుల అల్లుడు, కుమార్తె అయిన దాతలు తాడేపల్లిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ అత్తి సుబ్రమణ్యం – కళ్యాణి దంపతులు హనుమాన్ సమేత శ్రీరామ పరివార నూతన విగ్రహాలను చేయించి, రామాలయానికి సమర్పించారు. ఈసందర్భంగా ఆలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో భాగంగా సీతారాముల కళ్యాణాన్ని దాతలు అత్తి సుబ్రహ్మణ్యం – కళ్యాణి దంపతులు పీటలపై కూర్చుని కళ్యాణాన్ని జరిపించారు. ఈకార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పామర్రు శాసనసభ్యులు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సీతారాముల వారి కళ్యాణ అనంతరం చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి సుబ్రహ్మణ్యేశ్వర రావు దంపతులచే పెద్ద ఎత్తున భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.





## కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

### ప్రత్యేక పూజలు చేసిన విజయవాడ తూర్పు టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కొక్కిర తిరుపతయ్య యాదవ్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక రాణిగారితోట 18వ డివిజన్ తారకరామ నగర్, పుష్కర ఘాట్‌లోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి గుడిలో భక్త ఆంజనేయ కమిటీ సభ్యుడు మచ్చ శివప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కొక్కిర తిరుపతయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ సీతారాముల కల్యాణంలో అందరితో కలిసి పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని, శ్రీరాముని జీవితం మనందరికి ఆదర్శమని, ఆయన చూపిన అడుగు జాడల్లో మనందరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంద్రరాజు, చిన్నపరెడ్డి వెంకటరెడ్డి, సాంబిరెడ్డి, శేఖర్, కుమార్,జానీ, గోగుల బ్రదర్స్, మారం రెడ్డి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా సీతారాముల కళ్యాణోత్సవం

### మంత్రి కొల్లు రవీంద్ర, కొల్లు నీలిమ దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణోత్సవం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు కోట జనసందోహంతో కిక్కిరిసింది. సీతారామ నామస్మరణతో మార్మోగింది. జన జాతర మధ్య సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మచిలీపట్నంలోని బందరుకోట కోదండ రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఆద్యంత కమనీయంగా జరిగాయి. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కొల్లు నీలిమ దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యానోత్సవం ఆద్యంతం అద్భుతంగా జరిగింది. వేలాదిగా తరలి వచ్చిన భక్త జన సందోహం నడుమ వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవం అంత్యం వైభవంగా నిర్వహించారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## కనుల పండుగగా సీతారాముల కల్యాణం

**విజయాడ రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీరామ నవమిని పురస్కరించుకుని విజయాడ రూరల్ మండలం నున్నలో సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు ఆదివారం కనుల పండుగగా నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండ రామాలయంలో వేద పండితులు పరుచూరి నరహరి, రొంపిచర్ల దత్తుస్వామి ఆరుబయట రాములోరి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భద్రాచలంలోని శ్రీ సీతారాముల కల్యాణోత్సవం తరహాలోనే కల్యాణం నిర్వహించడం విశేషం. ఇందుకుగానూ స్వామివార్లను ఫల, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి వైభవంగా కల్యాణం నిర్వహించారు. అలాగే బోడపాడులో శ్రీ భద్రాద్రి రామలయంలో రొంపిచర్ల లోకాభి రాము, డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ ఆధ్వర్యంలో స్వామవారి కల్యాణోత్సవం జరిగింది. అలాగే గ్రామంలోని తూర్పు రామాలయం, గౌడబజార్‌లోని రామాలయం, సీతారాముల కల్యాణోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుని స్వామివార్ల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.

## అవనిగడ్డ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వేసవిలో చలివేంద్రాలు ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని డిఎస్పి శ్రీవిద్య అన్నారు. ఆదివారం అవనిగడ్డ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల వనజ మెస్ వద్ద నిర్వాహకులు ఆళ్ల శ్రీనివాస్ సౌజన్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ ఆధ్వర్యంలో అవనిగడ్డ డి.ఎస్.పి టి శ్రీవిద్య చలివేంద్రం ప్రారంభించి మొదటి రోజు శ్రీరామనవమిని పురస్కరించుకొని పానకం తాగునీరు అందించి మాట్లాడారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం ప్రకృతి వైపరీత్యాల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు గృహపకరణాలు అందించడం మహిళా దినోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం నిర్వహించడం లాంటి కార్యక్రమాలు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేయడం అందులోనూ నన్ను భాగస్వామిగా చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ గుడివాడ శేషుబాబు ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి వీర కుమారి జిల్లా కమిటీ సభ్యులు వంగర శేషగిరి భోగాది సుబ్రహ్మణ్యం కొండవీటి ఈశ్వరరావు యాసం చిట్టిబాబు అల్లం శెట్టి వెంకటేశ్వరరావు గరికిపాటి హరిప్రసాద్ కోడూరి శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన కోగంటి



**కంచికచర్ల ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండల ప్రజలందరికీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆదివారం శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిత్రు వాక్య పాలనతో శ్రీరాముడు ఆనాడే ప్రజాస్వామ్య పాలన ప్రజలకు అందించి ప్రాధాన్యతను సంతరించుకున్నా రన్నారు. శ్రీ రామచంద్రుడు ప్రజలకు తన పాలన ద్వారా ఆదర్శనీయుడుగా నిలిచాడన్నారు. ప్రతి ఒక్కరూ సుగుణాభిరాముని చరిత్రను స్ఫూర్తి గా తీసుకొని మననం చేసుకోవాలని సూచించారు. వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభలు సంతరించుకున్నాయని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో మండల కేంద్రంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని కోగంటి పూజలు నిర్వహించారు.సీతారాముల ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలిగి అందరూ ఆనందోత్సాహాలతో ఉండాలని కోరుకుంటూ మరోసారి అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీకొండలమ్మను దర్శించుకున్న 5వేలమంది భక్తులు





**ఎంపి బాలశౌరి కుమారుడు వల్లభనేని అనుదీప్**


**జిల్లా దేవాదాయ అధికారి ఎన్వీ సాంబశివరావు**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం, శ్రీరామ నవమి పర్వదినము సందర్భముగా శ్రీ అమ్మవారిని సుమారు 5,000 మంది భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. ఈరోజు శ్రీరామనవమి సందర్భముగా భక్తులకు పానకము వడపప్పు, శెనగలు ప్రసాదములు పంచడము జరిగినది. ఈరోజు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కుమారుడు అనుదీప్, కూటమి నాయకులు విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

ఈ సందర్భముగా అనుదీప్ ను దేవస్థానము అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేసి, శేషవస్త్రములతో సత్కరించినారు. కృష్ణా జిల్లా, దేవదాయ ధర్మదాయ శాఖ అధికారి ఎన్ వి సాంబశివరావు శ్రీ అమ్మవారిని దర్శించుకొనినారు. దేవస్థానము అర్చకులు వారిని శేషవస్త్రములతో సత్కరించి, శ్రీ అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేసినారు అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసారు.

## శ్రీ సీతరాముల వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న గోపు దంపతులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ రామనవమి సందర్బంగా కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం కానూరు రామాలయంలో జరిగినశ్రీ సీతరాముల వారి కల్యాణ మహోత్సవంలో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్,కానూరు మాజీ సర్పంచ్ గోపు సత్యనారాయణ-కానూరు మాజీ సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ దంపతులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు





**కంచికచర్ల ఏప్రిల్ 6 మేజర్ న్యూస్ :** శ్రీ రామనవమిని పురస్కరించుకొని కంచికచర్ల మండల కేంద్రంలో మండలంలోని గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని రాములవారి ఆలయాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చలువ పందిళ్లు వేశారు. శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించేందుకు మంగళ తోరణాలు కట్టి ఉదయం నుండే మేళతాళాలతో ఉత్సవాలు జరిపారు. నూతనంగా అత్యంత శోభాయమానంగా రాతి కట్టడంతో నిర్మితమైన కంచికచర్ల రామాలయంలో రాముల వారి కళ్యాణ వేడుకలు, ఆలయ ప్రధాన అర్చకులు తారం బాబు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా విచ్చేశారు. జైశ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. స్థానిక కోదండరామ స్వామి, కన్యకా పరమేశ్వరి ఆలయంలో కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు. నెహ్రు సెంటర్ వద్ద ట్రాక్టర్ల అసోసియేషన్ ట్రాక్టర్ ఓనర్స్ వర్కర్స్ అధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వసంత కాలనీ హాస్టల్ బజార్ లో సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని గొట్టుముక్కల, పరిటాల, కీసర, గండేపల్లి, మొగులూరు, మున్నలూరు, కొత్తపేట, చెవిటికల్లు కునికినపాడు తదితర గ్రామాల్లో స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.





# నేత్రపర్వంగా సీతారాముని కళ్యాణ వేడుక



## కోదండ రామాలయంలో కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, శిరీష

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలంలోని కాచవరం వేంచేసియున్న శ్రీ కోదండ సీతారామస్వామి వారి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం నేత్రపర్వంగా నిర్వహించారు. సీతారాముని వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, ఆయన సతీమణి శిరీష పాల్గొన్నారు. వారిరువురు దేవతా మూర్తులను దర్శించుకున్నారు. వేద పండితుల శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల వారి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం శాసనసభ్యులు కృష్ణప్రసాదు దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. ఈ కల్యాణ వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.

**మైలవరం మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ ఆధ్వర్యంలో..**

మండలంలోని కుంటముక్కల గ్రామంలో ఆదివారం శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా మైలవరం మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు అత్యంత వైభవంగా కన్నులు పండుగగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు, రమాదేవి, ఆయన తనయుడు శ్రీనాథ్, విజయదుర్గా,నవనామి బిల్డర్ అధినేత గద్దె వెంకట నరేష్ దంపతులు, అల్లుడు, కుమార్తె వెనిగల్లా రఘురాం, ఉషారాణి, మేనల్లుడుచ నమోలు శ్రీకాంత్,లత దంపతులు సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా జరిపించ్చారు.అలాగే దేవతామూర్తులకు వారు పట్టు వస్త్రాలను సమర్పించారు. పండితుల వేదమంత్రాలు సాక్షిగా ఈ వేడుకల ను కనులారా భక్తులు తిలకించారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి పానకాన్ని భక్తులకు అందజేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

# భావదేవరపల్లిలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



## రాముల వారి కళ్యాణం తిలకించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం భావదేవరపల్లి రామాలయంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి ఆలయంలో రాములవారిని సీతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణమూర్తులైన శ్రీ సీతారాములకు తలంబ్రాలు పోశారు. గ్రామ సర్పంచ్ మండలి ఉదయ భాస్కరరావు - స్వర్ణ దంపతులు, మండలి వెంకట్రామ్ - కృష్ణవేణి దంప తులు, మండలి వెంకట కాళేశ్వరరావు - విజయలక్ష్మి దంపతులు రాముల వారి కళ్యాణం జరిపించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తాం

## యువ నాయకులు మండలి వెంకట్రామ్

## గ్రామీణ యువజన వికాస సమితి, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సహాయం

## కొల్లి చక్రపాణి జ్ఞాపకార్థం బాధితులకు సహాయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :**అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలుస్తామని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. మోపిదేవిలో ఇటీవల ప్రధాన రహదారి పక్కన జరిగిన అగ్ని ప్రమాదంలో నిరుపేదలు మోర్ల సీతా మహాలక్ష్మి, పెంద్ర మురిసిరి, సింగోతు రంగారావు, రాజులపాటి రాజేశ్వరిల కుటుంబాలు నివసించే పూరిళ్ళు పూర్తిగా కాలిపోయాయి. బాధిత కుటుంబాల వారు కట్టుబట్టలతో నిలవగా వారిని మండలి వెంకట్రామ్ పరామర్శించారు.ఈ సందర్భంగా తమ గ్రామీణ యువజన వికాస సమితి తరపున బాధితులకు నూతన వస్త్రాలు, చీరలు, దుప్పట్లు అందచేశారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షులు స్వర్గీయ కొల్లి చక్రపాణి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొల్లి మురళీ, మోపిదేవి ఉప సర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, టీడీపీ నేత పరుచూరి శ్రీనివాసరావులు కలిసి ఒక్కో కుటుంబానికి రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, బియ్యంలను మండలి వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో హెవీ టార్పాలిన్లు, హైజినిక్ కిట్స్, వంట పాత్రలను వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాల వారికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సహకారంతో ప్రభుత్వం ద్వారా నివేశన స్థలాలు, పక్కా గృహాలు మంజూరుకు కృషి చేస్తామన్నారు. దాతల సహాయాన్ని మరింతగా బాధితులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షులు రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ తుంగల వెంకటగిరి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, తెలుగు యువత మండల అధ్యక్షులు విస్సంశెట్టి రాజా, కూటమి నాయకులు మెరకనపల్లి నరేష్, కూరేటి రాఘవ, కోసూరు నాగమల్లేశ్వరరావు, అరజా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.25వేల విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి పడమర వీధిలోని శ్రీవెంకట కృష్ణమ్మ రామాలయ అభివృద్ధికి చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని రూ.25వేల విరాళాన్ని అందించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ల బుల్లయ్య, యువనేత మండలి వెంకట్రామ్ల చేతుల మీదుగా ఆలయ కమిటీ పెద్దలకు విరాళం నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ నేతలు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల ప్రసాద్, బళ్లా వాసు, మోర్ల శివ, వేముల హరికృష్ణ, జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, రావులపల్లి పండు గురుస్వామి, పసుపులేటి రవికుమార్, గంగిశెట్టి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మన కోసం మనం ట్రస్టు విరాళాలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనకు అభివృద్ధి, సుందరీకరణ పనులుచేస్తున్న మన కోసం మనం ట్రస్టుకు దాతలు విరాళాలను అందచేశారు. ఆదివారం 3435వ రోజు స్వచ్ఛసేవలో పాల్గొని స్వచ్ఛ సారధి, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్కు విద్యావేత్త యార్లగడ్డ శివప్రసాద్ రూ.25వేల విరాళాన్ని, స్వచ్ఛకార్యకర్త ప్రాతూరి ఉదయశంకర శాస్త్రి 5వేల రూపాయలు విరాళాన్ని అందించారు. స్వచ్ఛ కార్యకర్తల తరపున దాతలకు డిఆర్కె కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాళం శివన్నారాయణ ఆదివారం స్వచ్ఛసేవలో పాల్గొన్నారు. డిఆర్కె దంపతుల నేతృత్వంలో విరామం లేకుండా స్ఫూర్తివంతంగా సాగుతున్న స్వచ్ఛఉద్యమం, స్వచ్ఛత కోసం పాటుపడుతున్న స్వచ్ఛ కార్యకర్తలను ఆయన అభినందించారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు మణిప్రభాకరరావు కన్నుమూత



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు (75) కన్నుమూశారు. ఆదివారం తీవ్రమైన గుండెపోటు రావటంతో తొలుత స్థానికంగా ప్రవేటు ఆసుపత్రిలో అత్యవసర చికిత్సలు అందించి, మెరుగైన చికిత్సల కోసం మణిపాల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ తుదిశ్వాస విడిచారు. ఘంటసాల మండలం చిట్టూర్పు యుపి పాఠశాలలో సుదీర్ఘకాలంపాటు ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన మణిప్రభాకరరావు ఉద్యోగ విరమణ అనంతరం విద్యార్థులకు సహకారం అందిస్తూనే ఉండేవారు. ఎంతోమందికి ఆర్థికంగా సహకరించటం, స్టడీ మెటీరియల్స్ అందించటం చేస్తుండేవారు. చల్లపల్లి లయనక్లబ్బుకు అధ్యక్షునిగా పనిచేసి ప్రజలకు సేవలందించారు. మణిప్రభాకరరావు మాస్టారు భౌతికకాయాన్ని వక్కలగడ్డలోని స్వగృహానికి తీసుకురాగా, వివిధ రంగాల ప్రముకులు సందర్శించి నివాళులు అర్పించారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## వడ్లమన్నాడులో జనసేన చలివేంద్రం ప్రారంభం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలో జనసేన నేతల ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి తనయుడు వల్లభనేని అనుదీప్, జనసేన నేత సందు పవన్ ప్రారంభించారు. అనంతరం అనుదీప్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని అన్నారు. కార్యక్రమంలో పేర్ని జగన్, శేషారాణి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# సర్వ జన శ్రేయస్సే లక్ష్యంగా సహజ యోగ ట్రస్ట్

### రాష్ట్ర మహిళా విభాగ కోఆర్డినేటర్ సుగ్గుల సుధారాణి





**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి ప్రవేశపెట్టిన సహజయోగ ధ్యానాన్ని ఆచరించడం ద్వారా ప్రపంచ మానవాళి సుఖశాంతులతో ఉండొచ్చునని సహజ యోగ ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ మహిళా విభాగం కోఆర్డినేటర్ సుగ్గుల సుధారాణి అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లోని పలు ప్రాంతాల్లో ఆదివారం నాడు సహజయోగ ప్రచార రథయాత్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 140దేశాలకు పైగా ప్రజానీకం సహజ యోగ ధ్యానాన్ని ఆచరిస్తూ సన్మార్గంలో ప్రయాణిస్తున్నారన్నారు. ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు. సహజయోగ ధ్యానం ఆచరించడం ద్వారా ప్రతి ఒక్కరూ సన్మార్గంలో ముందుకెళ్లటానికి అవకాశం ఉంటుందని సహజ యోగ ట్రస్ట్ రథయాత్ర ప్రచార కన్వీనర్ దేసు జయశంకర్ మాట్లాడుతూ సహజయోగం నేటి మహాయోగమని, సహజ యోగాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం ద్వారా మన శరీరంలోని రుగ్మతలను తొలగించుకోవచ్చునన్నారు. మనలోని కుండలనీ శక్తి జాగృతి ద్వారా షట్చక్రాలు బలపడటం, సహస్రారం ద్వారా పరమ చైతన్యంతో అనుసంధానం అనగా ఆత్మ సాక్షాత్కారం పొందటం జరుగుతుందని,కుల మత ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు సహజ యోగాన్ని ఆచరించడం ద్వారా మంచి సమాజం తయారు కావడానికి అవకాశం ఏర్పడుతున్నారు. ట్రస్ట్ ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ యర్రంశెట్టి గాంధీ మాట్లాడుతూ సహజయోగ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే సదుద్దేశ్యంతో రథయాత్రను దేశవ్యాప్తంగా సహజ యోగ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రచార రథయాత్ర దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తుందన్నారు. ఈనెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ లోకి ప్రవేశించిందనీ,ఈ ప్రచార రథయాత్ర ఇంకా అన్ని జిల్లాల్లోనూ పర్యటిస్తుందని చెప్పారు. సోమవారం విజయవాడలోని కృష్ణలంక, మంగళవారం పటమట, బుధవారం విజయవాడలోని పలు ప్రాంతాల్లో రథయాత్ర బృందం పర్యటిస్తుందన్నారు. సహజ యోగ యొక్క గొప్పతనాన్ని ప్రజానీకానికి తెలియజేయడం కోసం ఈ యాత్రలు జరుగుతున్నాయన్నారు. పరమ పూజ్య శ్రీ మాతాజీ నిర్మలాదేవి జన్మించి 102 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ప్రచార రథయాత్రలు కొనసాగుతున్నాయన్నారు. సహజ యోగ ధ్యాన పక్రియలను చేయడం ద్వారా ప్రతి ఒక్కరు తమలో వివేకం విచక్షనా పెంపొందించుకోవచ్చునన్నారు. శారీరక మానసిక ఉన్నతిని పెంపొందించుకోవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ధ్యాన సాధకులు రావి నాగేశ్వరరావు, డి. సాంబ శివుడు, రాఘవరావు, డి. వెంకటేశ్వర్లు, వై.లక్ష్మి, కల్పన, రాజి, నాగశిరో మణి పాల్గొన్నారు.

## ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్‌కు ఆత్మీయ సన్మానం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గం లోని ఘంటసాల మార్కెటింగ్ చైర్ పర్సన్ గా జనసేన పార్టీ వీర మహిళను నియమించడంతో ఆదివారం ఉమ్మడి కృష్ణాజిల్లా పార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాలరావు తన స్వగృహంలో దుశ్శాలువతో సత్కరించారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన పార్టీలో చేరిన కనకదుర్గ మొదటినుండి జనసేన పార్టీ వీర మహిళగా ప్రజా సమస్యల పట్ల మాతోపాటు ఎన్నో దీక్షలు పోరాటాలు చేసిన ఘనత ఆమెకు ఉందన్నారు. పదవులపై ఏ విధమైన ఆశ లేకుండా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన పార్టీలో పనిచేస్తున్న ఒక సామాన్య వీర మహిళకు కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ ఈ బాధ్యతలు అప్పగించడం సంతోష్ కరమైన విషయం అన్నారు. రబ్బర్ చెప్పులు వేసుకుంటూ పూరి గుడిసెల్లో ఉండే సామాన్యులను రాజకీయ నాయకులుగా తయారు చేస్తానని ఆనాడు మాటిచ్చి నేడు మాటకు కట్టుబడి ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. 2014లో జనసేన పార్టీ స్థాపించినప్పుడు చిన్నపిల్లల పార్టీగా ఉన్న మా పార్టీ ఈనాడు అంచలంచెలుగా పెరిగి కూటమి సహకారంతో ఈ నియోజకవర్గానికి జనసేన పార్టీ తరపున మండలి బుద్ధ ప్రసాద్ శాసన సభ్యులుగా బాలశౌరి పార్లమెంట్ సభ్యుడిగా ఉండడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. జనసేన పార్టీని నువ్వు నువ్వు మీసాల యువకులతో జండాలు పట్టుకుని ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేస్తుంటే చాలామంది నవ్వుకున్నారు అనే విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఈ పార్టీకి మనుగడ ఉందా అని వేలన్ చేసిన వారు నేడు కూటమి ప్రభుత్వంలో ప్రధానమైన పాత్ర పోషించడం సంతోషంగా ఉందని అని అన్నారు. ఒక సామాన్య మహిళ జనసేన



పార్టీలో వీర మహిళగా గుర్తింపు పొంది మార్కెట్ యార్డ్ చైర్పర్సన్‌గా నియమించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. మొట్టమొదటిసారి తన నివాసానికి వచ్చిన సందర్భంగా ఆత్మీయ సత్కారం చేసి నూతన వస్త్రాలు అందజేసి కనకదుర్గ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో ఆమె ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమెకు అప్పజెప్పిన బాధ్యత ప్రజలకు ఉపయోగపడే విధంగా మలుసుకోవాలని అన్నారు. కనకదుర్గ కు మార్కెట్ యాడ్ చైర్పర్సన్ గా నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కి పార్లమెంట్ సభ్యులు బాల సౌరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు వీరబాబు అవనిగడ్డ టౌన్ ఉపాధ్యక్షుడు ఆళ్ల మల్ల చందు బాబు జనసేన పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు - ముదినేపల్లి రహదారి నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు

### కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రాము

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందనీ గుడివాడ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు-ముదినేపల్లి రహదారి అభివృద్ధికి 2.50 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఓ ప్రకటన ద్వారా తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలో గుడివాడ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్



కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే రూ.21.93కోట్లతో 57.98 కిలోమీటర్ల మేర సిసి రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేశామన్నారు.గుడివాడ పట్టణం, నియోజకవర్గ వ్యాప్తంగా రానున్న రెండు మూడు నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియజేశారు. గుడ్లవల్లేరు-ముదినేపల్లి రహదారి అభివృద్ధికి 2.50 కోట్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మంజూరు చేసిన సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్ కు, కృషిచేసిన ఎంఎల్ఏ వెనిగండ్ల రాముకు గుడ్లవల్లేరు మండల కూటమి పార్టీల శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

## సుదీర్ఘ పోరాటాలకు, అంకితభావానికి, దేశసేవకు ప్రతీక బీజేపీ జెండా

### బీజేపీ కేదారేశ్వర పేట అధ్యక్షులు లావిన్ బాబు




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశమంతటా ఘనంగా జరుపుకుంటున్న ఈ ప్రత్యేక సందర్భంలో తమ ఇంటి పైన పార్టీ జెండా ఎగరవేయడం తనకు గర్వకారణంగా అనిపిస్తుందని, ఇది కేవలం ఒక జెండా కాదని ఇది సుదీర్ఘ పోరాటాలకు, అంకితభావానికి, దేశసేవకు ప్రతీక అని బీజేపీ కేదారేశ్వర పేట అధ్యక్షులు లావిన్ బాబు అన్నారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తన మనోగతాన్ని మీడియాతో పంచుకున్నారు. పార్టీ స్థాపించబడినప్పటి నుండి, తమ నాయకులు నరేంద్ర మోడీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారన్నారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్" అనే నినాదం మన హృదయాలలో గూంజుకుంటూ, ప్రతి ఒక్కరిని చైతన్యపరుస్తోంది అన్నారు. ఆర్టికల్ 370 రామ్ మందిరం సి ఏ ఏ.వక్ఫ్ (సవరణ) బిల్లు మన పార్టీ సాధించిన విజయం, మనందరిలో ఉన్న పట్టుదల, సేవా భావం, నైతికతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ జెండా ఎగరడం ద్వారా, మనం ఆ విలువల పట్ల అంకితమైన వారమని ప్రపంచానికి తెలియజేస్తున్నామని అన్నారు. చివరగా, మనకు ఈ ప్రగతిశీల మార్గాన్ని చూపిన నాయకత్వానికి మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బీజేపీ కేదారేశ్వర పేట అధ్యక్షులు లావిన్ బాబు అన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన లంకమ్మ తల్లి జాతర



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా వీరాజుల్లుతున్న అవనిగడ్డ గ్రామదేవత శ్రీ లంకమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం ఉత్సాహంగా ప్రారంభమైంది.ఆదివారం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ మండలి దంపతులను ఘనంగా సత్కరించారు ఈనెల 12వ తేదీ శనివారం అమ్మవారి వార్షిక జాతర మహోత్సవ గోడ పత్రికలను మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ లంకమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ అన్నపురెడ్డి వెంకటేశ్వరరావు ఆలయ ఆసాధులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో 100 మందికి మధుమేహ పరీక్షలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఆదివారం గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ సేవా భవనంలో మధుమేహవ్యాధి చికిత్సశిబిరం నిర్వహించారు. 100 మంది మధుమేహ వ్యాధి గ్రస్తులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు శశికళ, కార్యదర్శి పెరుమాళ్ళు, కోశాధికారి నవాబు, లయన్స్ మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్ ప్రముఖులు చాపరాల బాలాజీరావు, జి.రామకృష్ణ, చాపరాల రాజేశ్వరరావు, సూరపనేని పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999